ప్రజాశక్తి

శుక్రవారం 4 ఆగష్టు 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నల్ల మట్టిని ట్రాక్టర్లకు లోడ్ చేస్తున్న దృశ్యం

పర్చూరు వాగు నుంచి
నల్లమట్టి అక్రమ తరలింపు

- ట్రాక్టర్ మట్టి రూ.వెయ్యి చొప్పున విక్రయం
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మురుగుకాలువ మరమ్మత్తుల పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు, అధికార పార్టీ నేతలు నిబంధనలకు విరుద్ధంగా పర్చూరు-కారంచేడు రోడ్డులో వాగుకు రక్షణ కవచంగా ఉన్న కట్ట మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో పంటలు ముంపునకు గురికాకుండా మురుగు కాలువల మరమ్మతుల పనులు చేపట్టారు. ఇందుకోసం ప్యాకేజీల వారిగా పనులు చేపట్టారు. రూ.5 లక్షల లోపు పనులను నామినేషన్ పద్ధతిపై అధికారపార్టీ నేతలు చేజిక్కించుకున్నారు. జిల్లాలోని పర్చూరు నియోజకవర్గ పరిధిలో కారంచేడు నుంచి పర్చూరు వెళ్లే మార్గంలో ఉన్న వాగుకు రెండు వైపులా ఉన్న చిల్లచెట్లను ఇటీవల తొలగించారు. వాగు ఒడ్డున ట్రాక్టర్లు వెళ్ళేందుకు అనుకూలంగా మార్గం ఏర్పడటంతో ప్రొక్లయినర్లు, ట్రాక్టర్లను రంగంలోకి దించారు. అక్కడ ఉన్న నల్ల మట్టిని యథేశ్చగా అక్రమ తరలింపు చేపట్టారు. ప్రభుత్వ స్థలాలు, వాగుల్లో ఉన్న మట్టిని తరలించాలంటే ప్రభుత్వ అనుమతి అవసరం. రహదారుల అభివృద్ధి లేదా జగనన్న కాలనీలను మెరకలు చేయడం లాంటి ప్రజోపయోగకర పనులకు సదరు మట్టిని తగిన అనుమతులతో వాడాల్సి ఉంది. క్యూబిక్ మీటర్ లెక్కన ప్రభుత్వానికి నగదు చెల్లింపులు జరిపి సంబంధిత అధికారుల పర్యవేక్షణలో జరగాలి. కానీ ఇవేవీ లేకుండా భారీ ఎత్తున మట్టి తవ్వకాలు చేస్తున్నారు. సదరు ట్రాక్టర్ డ్రైవర్లు చెబుతున్న వివరాల ప్రకారం సదరు నల్లమట్టిని నాగులపాలెం, పర్చూరు ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ మట్టిని రూ. వెయ్యి చొప్పున విక్రయిస్తున్నారు. గతంలో కూడా ఒక పర్యాయం ▶ 2లో

జిల్లా విభజన
అసంతృప్తి ఎజెండానే.!

- ఎన్నికలకు ఇదొక అస్త్రంగా మారిన వైనం
- టిడిపి జాతీయ నేత లోకేష్ కూడా విభజనపైనే హామీలు
- జనం నుంచీ ఈ అంశానికే విపరీతమైన స్పందన

యువగళం పాదయాత్రలో లోకేష్ (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఏడాది క్రితం జరిగిన జిల్లా విభజన హేతబద్దంగా లేదనే అంశం ఇప్పటికీ చర్చగానే మారింది. ఇదొక అసంపూర్తి అంశంగానూ నిలిచింది. రాజకీయపార్టీలకు వచ్చే ఎన్నికల్లో ప్రచారానికి కూడా అస్త్రంగానే మారింది. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలోనూ ఆయనకు జిల్లా విభజన కీలక అంశంగా దొరికింది. దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లోనూ జిల్లా విభజనపై ఆయన హామీలు గుప్పించారు. సభలో జనం నుంచీ భారీగా స్పందన వచ్చింది. కొన్ని నియోజకవర్గాల్లో ఇదే ప్రధాన ఎజెండాగా హామీల్లో కనిపించింది.

కనిగిరి, మార్కాపురం నియోజకవర్గం పొదిలిలో నారా లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యే అవినీతి, భూ వ్యవహారాలపై చేసిన ఆరోపణలను పక్కనపెడితే ఇదే ఇక్కడ చర్చకు దారితీసింది. ప్రజల డిమాండ్‌గా ముందుకు వచ్చింది. మార్కాపురం జిల్లా కోసం ఏడాది క్రితం అన్ని పార్టీలూ ఆందోళనలు చేశాయి. వైసిపి నుంచి ఎమ్మెల్యేలు కూడా మార్కాపురం జిల్లా ఏర్పాటుకు లేఖలు అందజేశారు. మంత్రి ఆది మూలపు సురేష్ కూడా లేఖ ఇచ్చారు. అభ్యంతరాలు కోరినప్పుడు లేఖలు ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో మాత్రం మంత్రి ఆదిమూలపు సురేష్ మౌనంగా ఉండాల్సి వచ్చింది. సిఎం జగన్ పార్లమెంటు స్థానాల పరిధిలో జిల్లా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక కందుకూరును కూడా ప్రకాశం జిల్లాలో కలపాలనే డిమాండ్ ఉంది. కందుకూరు ఎమ్మెల్యే మహిధర్‌రెడ్డి కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. స్థానికసంస్థల ప్రజా ప్రతినిధులలో కలిసి వచ్చి ఆయన కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. ఇక్కడా ఈ డిమాండుపై జనంలో మంచి స్పందనే వచ్చింది. అద్దంకిలోనూ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కలుపుతామని లోకేష్ హామీ ఇచ్చారు. అద్దంకి నియోజకవర్గం బాపట్లలో ఉండటం హేతబద్దంగా లేదు. జిల్లా కేంద్రానికి వెళ్లాలన్నా కష్టంగానే మారింది. ప్రజాప్రతినిధులు కూడా వెళ్లడం లేదు. పాలనాయంత్రాంగంతో సజీవ సంబంధాలు లేవు. కందుకూరు నియోజకవర్గ పరిస్థితి కూడా ఇదే. జిల్లా విభజన హేతుబద్దంగా మాత్రం లేదు. దీనిపై జనంలోనూ అసంతృప్తి ఉంది. సౌలభ్యం కూడా ఎండమావిగానే ఉంది. గిద్దలూరు, వైపాలెం, మార్కాపురం నియోజకవర్గాలకు కొత్త జిల్లాల ఏర్పాటు ఎందుకూ అక్కరకు రాలేదు. ఎప్పటిలాగే పలు అవసరాల కోసం జిల్లా కేంద్రానికి గిద్దలూరు, వైపాలెం నియోజకవర్గాల మారుమూల గ్రామాల నుంచి రావాల్సి వస్తోంది. అర్జీ ఇవ్వడానికి 150 కిలోమీటర్లు ప్రయాణం తప్పడం లేదు. అన్ని పార్టీల్లో జిల్లా విభజనపై ఏకాభిప్రాయం లేదు. జిల్లాను మార్కాపురం, ఒంగోలు కేంద్రాలుగా రెండు చేయాలనే డిమాండు ఇప్పటికీ ఉంది. దీనికే జనం అంగీకారం తెలుపుతున్నారు. వాస్తవం కూడా.. అయితే సిఎం జగన్ మాత్రం తాను తీసుకున్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజాభిప్రాయం, ప్రజాసంఘాల సూచనలు, పోరాటాలను పట్టించుకునే పరిస్థితి లేదు. పాలనాసౌలభ్యం ఎండమావిగానే ▶ 2లో

మరమ్మతులు చేయకపోవడంతో..
గుండ్లకమ్మ నీరు సముద్రం పాలు

- రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు
- మల్లవరం ప్రాజెక్టును సందర్శించిన రైతు, కౌలు రైతుసంఘం నాయకులు

ఎస్ఇతో మాట్లాడుతున్న రైతుసంఘం నేతలు

ప్రజాశక్తి-మద్దిపాడు

గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయకపోవడంతో నీరు సముద్ర పాలవుతోందని రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మల్లవరం వద్ద గుండ్లకమ్మ ప్రాజెక్టును రైతు, కౌలు రైతు సంఘం నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పమిడి వెంకట్రావు మాట్లాడుతూ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయి ఏడాది అయినట్లు తెలిపారు. ఇప్పటికీ పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టలేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతోందన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జె.జయంతిబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా ఇప్పటికీ కాలువల్లో జమ్ము, చిల్లచెట్లను తొలగించలేదన్నారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే కాలువల్లోని జమ్ము, చిల్లచెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం గేట్ల మరమ్మతు పనులను పరిశీలించారు. అదే సమయంలో అక్కడే ఉన్న ప్రాజెక్టు ఎస్ఇని కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఇ మాట్లాడుతూ గేట్లు మరమ్మతు పనులను జరుగుతున్నాయని తెలిపారు. 3వ నెంబర్ గేటుకు తొందరలోనే టెండర్ వేస్తామన్నారు. గేట్ల మర్మతు పనులను రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. కాలువల్లోని జమ్ము, చిల్లచెట్లను అక్టోబర్ నాటికి తొలగిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌలు రైతుసంఘం నాయకులు టి.శ్రీకాంత్, కనుపర్తి సుబ్బారావు, పాలపర్తి యోనా, మారెళ్ళ అనీల్, ఉప్పుటూరి గంగయ్య, శ్రీను, చెరుకూరి వాసు, బెజవాడ సంజీవరావు, చలంచర్ల కష్ణారెడ్డి, నారాయణ, జె.వెంకట్రామిరెడ్డి, ఉబ్బా వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే 21 లోపు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-టంగుటూరు

సమగ్రమైన ఓటరు జాబితాలే లక్ష్యంగా ఇంటింటి సర్వే జరగాలని తహశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో బిఎల్ ఓ లు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ఇంటింటి సర్వే ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలపై బి ఎల్ ఓ ల ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రస్తుతం 50 శాతం మాత్రమే పూర్తయినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. ప్రజలు నివాసం ఉన్న డోర్ నెంబర్ పైనే ఓట్లు ఉండేలా బిఎల్ఓ లు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పంచాయతీ పరిధిలో అధిక శాతం మంది ఓటర్లు నివాసం ఒకచోట ఉంటే వారి ఓట్లు మాత్రం మరొక పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్నాయని, ఇంటింటి సర్వేలో బిఎల్ఓ లు ఇలాంటి ఓట్లను తొలగించి వారు నివాసం ఉన్న చోటే ఓట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ జె శ్రీనాథ్, ఈఓపీఆర్డీ నర్రా జగదీష్ బాబు, ఎఎస్ఓ ఓ శ్రీవాణి, పంచాయతీ పరిధిలోని బిఎల్ఓ లు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి అసంతృప్తి ఎజెండానే!

(మొదటిపేజీ తరువాయి)

మారింది. ఈ అంశాన్ని గమనించిన తెలుగుదేశం పార్టీ నేతలు దీన్నే అస్త్రంగా చేసుకోవాలనే నిర్ణయంలో గట్టిగా ఉన్నారు. అందుకే గతంలో పశ్చిమాన చంద్రబాబు కూడా మార్కాపురం జిల్లాపై ప్రకటన చేశారు. ఇప్పుడు లోకేష్ పర్యటనలోనూ విభజన అంశం ప్రధాన హామీగా జనం ముందుకు తెచ్చారు. ఒకవేళ అధికార మార్పిడి జరిగితే విభజనపై ప్రజాభిప్రాయాన్ని, తెలుగుదేశం హామీలను పరిగణలోకి తీసుకుంటే మళ్లీ మార్పులు చేర్పులు తప్పవని స్పష్టమవుతోంది.

నల్లమట్టి అక్రమ తరలింపు

(మొదటిపేజీ తరువాయి)

ఇదేవిధంగా భారీ ఎత్తున్న వాగు నుంచి నల్లమట్టిని తరలిస్తున్న క్రమంలో టిడిపి నేతలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తిరిగి ప్రస్తుతం పట్టపగలు బహిరంగంగా వాగు కట్టలకు రక్షణగా ఉండాల్సిన మట్టిని తరలిస్తున్న విషయం అధికారులకు తెలిసినా పట్టనట్టుగా ఉన్నారు. ఈ విషయమై డ్రైనేజీ శాఖ ఇఇ మురళీకృష్ణను వివరణ కోరగా పర్చూరు వాగు నుంచి మట్టిని తరలిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, తమ సిబ్బందిని అక్కడికి పంపి అక్రమ తవ్వకాలు జరగకుండా చూస్తామన్నారు.

అన్నదానం

పెద్దదోర్నాల : మండల పరిధిలోని ఐనముక్కల గ్రామంలో గల గణపతి, పోలేరమ్మ, అంకాలమ్మ, అభయ ఆంజనేయ స్వామి విగ్రహాలు ప్రతిష్ఠించి ఏడాది పూర్తయ్యింది. ఈ సందర్భంగా గురువారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళలు బోనాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

యూనివర్సిటీ బోర్డు మెంబర్‌గా డాక్టర్ రాజా జయరావు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని జార్జి ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై రాజా జయరావు నూతనంగా ప్రారంభించబడిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు ఫార్మశీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాజాజయరావును జార్జి ఫార్మశీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ గురువారం అభినందించారు. ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగుతారు.

రాజా జయరావు

IN THE COURT OF THE 3RD ADDITIONAL JUNIOR CIVILJUDGE: AT ONGOLE

O.S. No. 544/2022

Between:
M/s Union Bank of India, NKRM Junior College Branch, **Ongole Town,** represented by its Senior Branch Manager, **Donempudi Venkat Kumar** ...... Plaintiff

Vs

Puli Yasaiah ...... Defendant

Defendant Address

Puli Yassaiah, S/o Nagaiah, Hindu, Business, Aged about 44 Years, H.No. 7-5-15A, Mangamur Road, Near Ayyappa Swamy Temple, **Ongole Town,** Prakasam District, Pincode: 523001.

పైదావాను వాది, ప్రతివాదైన మీపై తన బాకీ రాబట్టుకొనుటకై గాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీయుత కోర్టువారు అనేక పర్యాయములుమీకు దావా సమన్లను పంపినను వాటిని మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టువారు ఈ పత్రికా ముఖంగా నోటీసు జారీకి ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున మీరు **తేదీ: 08-09-2023న ఉదయం 10.30 ని॥లకు** పై శ్రీకోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేనియెడల మీపై పరోక్షమున పై దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఆదేశానుసారం మేరకు)

ఒంగోలు
తేదీ:01-08-2023

శ్రీమతి బియ్యపు శారద,
న్యాయవాది ఒంగోలు

IN THE COURT OF THE Vth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD, TELANGANA

O.S.NO.**3102** OF **2022**

Between :
M/s. APL Health Care Ltd.
... Plaintiff

AND

K. Rajagopal Reddy
... Defendants

To,
1. K. Rajagopal Reddy S/o. Galeswara Reddy aged 26 Years, R/o.H.No. 2-59/A, Ganagadevipalli, Donakonda Mandal, Prakasham Dist - 523305
D3 M. Rameshwara Reddy S/o. M. Thirupathi Reddy Aged 28 Years, Kothapeta Village, Pullacheruvu Mandal, Bestavaripeta, Prakasham Dist.-523346
... Defendant No.1and 3

Whereas the plaintiff Company filed the above suit against you for recovery of damages / money. The above suit is posted to **30-08-2023** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any at **10:30** a.m. on the above said date before the Hon'ble Court, failling which the suit will be heard and determined exparte.

(By Order of the Hon'ble Court)

R. Chakradhar
V. Vimalanand
Advocates
6-1-295/1, IInd Floor, Padma Rao Nagar, Secunderabad - 025

CHANGE OF NAME

I, **LAVANYA NALLAMOLU** w/o HARISH BABU, Residing atH-NO: 6-8-58/B, Behind ABM church, Srungara Puram, Bapatla, 522 101.have Changed my name. From, **LAVANYA NALLAMOLU** (Old Name). To, **LAVANYA TATA** (New Name).

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.167/2021

మాగం సుబ్బారావు .....వాది
వర్సెస్
పణిదపు @ పణిదెపు పుల్లయ్య ......ప్రతివాది

ప్రతివాది :
పణిదపు @ పణిదెపు పుల్లయ్య తండ్రి శేషయ్య, ఆర్/ఓ. నల్లబోతులవారిపాలెం గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేది 28-08-2023 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, ప్లీడర్ దారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియ చేసుకొనగలరు. లేని ఎడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 28.08.2023

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9032270354

డాక్యుమెంట్లు పోయినవి

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మాచవరం గ్రామానికి చెందిన గుమ్మడి సాంబశివరావు తండ్రి రామచంద్రయ్య కు చెందిన పొలం యొక్క సర్వేనెంబర్లు : 355,378,378, 361/2,లకు సంబంధించిన అమ్మకప్రోలు రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కాబడిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు నెంబర్లు : 240/2006, 851/2007, 1534/2011,790/2011 కలిగి ఉన్న బ్యాగు మాచవరం నుండి నాగులుప్పలపాడు ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికిన వారు ఈక్రింది అడ్రసుకు తెలియపరచ వలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
గుమ్మడి సాంబశివరావు,
తండ్రి రామచంద్రయ్య
మాచవరం గ్రామం
నాగులుప్పలపాడు (మండలం)
ప్రకాశం జిల్లా
సెల్ నెంబరు: 9948788648

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

యర్రగొండపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని సాయిబాబానగర్‌కు చెందిన ఉషారాణి చిన్నం తండ్రి పూర్ణచంద్రరావునకు చెందిన ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెంబర్లు 6439/2018, 6440/2018 గల ఒరిజినల్ దస్తావేజులు సాయిబాబా నగర్ నుంచి యర్రగొండపాలెం పట్టణంలో 2023 ఆగష్టు నెల ఒకటో తేదిన ఇల్లు మారే సందర్భంలో పోయినవి. ఎంత వెతికినా దొరలేదు. దొరికిన యెడల తమకు తెలియజేయగలరు.

ఇట్లు
ఉషారాణి చిన్నం, తండ్రి పూర్ణచంద్రరావు
సిరి అపార్ట్‌మెంట్, వినుకొండ రోడ్డు
యర్రగొండపాలెం
సెల్ : 9441379052, 6305636376

సర్టిఫికెట్లు పోయినవి

బాపట్లజిల్లా, జె. పంగులూరు మండలం,పంగులూరు గ్రామానికి చెందిన తల్లపనేని సుబ్బారావు ,తండ్రి హనుమయ్య కు చెందిన 10వ తరగతి మార్కుల లిస్టు, టి.సి(1977–78)లు ఉన్న బ్యాగు తీసుకుని, ఈ నెల 1వ తేదీన పంగులూరు నుండి ఇంకొల్లుకు మోటార్ సైకిల్ పై తీసుకొని వెళ తుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియపరచవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు
తల్లపనేని సుబ్బారావు. తండ్రి హనుమయ్య.
పంగులూరు గ్రామం
జె. పంగులూరు మండలం.
బాపట్ల జిల్లా.
సెల్ నెంబర్: 9948681219.

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
IA NO :307/2020
in
OS NO: 238/2020

సుంకర ఆదిలక్ష్మి మరియు ఇతరులు .... పిటిషనర్లు/వాదులు
వర్సెస్
పాతూరి రమాదేవి మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
R2)పాతూరి మధుసూదన రావు
తండ్రి లేట్ శ్రీనివాసరావు,
నివాసం : డోర్ నెం.5/313, అల్లూరి సీతారామరాజు వీధి, పవర్ ఆఫీస్ ఎదురుగా, కర్నూలు రోడ్డు, ఒంగోలు.
R3)పాతూరి రాధా మాధవి,
తండ్రి లేట్ శ్రీనివాసరావు,
నివాసం : డోర్ నెం.5/313, అల్లూరి సీతారామరాజు వీధి,పవర్ ఆఫీస్ ఎదురుగా కర్నూలు రోడ్డు,ఒంగోలు.

పై నెంబరు పిటీషన్ లో మీరు రెండు మూడు రెస్పాండెంట్స్/ప్రతివాదు లై ఉన్నారు మీకు నోటీసు అమలు జరగని కారణం చేత శ్రీ కోర్టు వారు మీకు పేపర్ ద్వారా నోటీసు జారీ చేయుటకు ఆర్డర్ వేసి ఉన్నారు కావున పై పిటీషన్ లో మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల తేది 04.09.2023 న ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు కానీ మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ వాదన తెలుపుకొనవలెను లేనియెడల పై పిటీషన్ నుమీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 03-08-2023

ఇట్లు
పెండ్యాల శివహరి
షేక్ అనూష
అడ్వకేట్స్,ఒంగోలు

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
IA No : 308/2020
in
OS NO : 238/2020

సుంకర ఆదిలక్ష్మి మరియు ఇతరులు .... పిటిషనర్లు/వాదులు
వర్సెస్
పాతూరి రమాదేవి మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
R2)పాతూరి మధుసూదన రావు
తండ్రి లేట్ శ్రీనివాసరావు,
నివాసం : డోర్ నెం.5/313, అల్లూరి సీతారామరాజు వీధి,పవర్ ఆఫీస్ ఎదురుగా, కర్నూలు రోడ్డు ఒంగోలు.
R3)పాతూరి రాధామాధవి,
తండ్రి లేట్ శ్రీనివాసరావు,
నివాసం : డోర్ నెం.5/313, అల్లూరి సీతారామరాజు వీధి, పవర్ ఆఫీస్ ఎదురుగా కర్నూలు రోడ్డు,ఒంగోలు.

పైనెంబరు పిటీషన్ లో మీరు రెండు మూడు రెస్పాండెంట్స్/ప్రతివాదు లై ఉన్నారు మీకు నోటీసు అమలు జరగని కారణం చేత శ్రీ కోర్టు వారు మీకు పేపర్ ద్వారా నోటీసు జారీ చేయుటకు ఆర్డర్ వేసి ఉన్నారు కావున పై పిటీషన్ లో మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల తేది 04-09-2023 న ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు కానీ మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ వాదన తెలుపుకొనవలెను లేనియెడల పై పిటీషన్ ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

/ శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 03-08-2023

ఇట్లు
పెండ్యాల శివహరి
షేక్ అనూష
అడ్వకేట్స్,ఒంగోలు

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
OS NO : 238/2020

సుంకర ఆదిలక్ష్మి మరియు ఇతరులు .... వాదులు
వర్సెస్
పాతూరి రమాదేవి మరియు ఇతరులు..ప్రతివాదులు

To
D2)పాతూరి మధుసూదన రావు
తండ్రి లేట్ శ్రీనివాసరావు,
నివాసం : డోర్ నెం.5/313, అల్లూరి సీతారామరాజు వీధి, పవర్ ఆఫీస్ఎదురుగా, కర్నూలురోడ్డు ఒంగోలు.
D3)పాతూరి రాధా మాధవి,
తండ్రి లేట్ శ్రీనివాసరావు,
నివాసం: డోర్ నెం.5/313, అల్లూరి సీతారామరాజు వీధి, పవర్ ఆఫీస్ ఎదురుగా కర్నూలు రోడ్డు,ఒంగోలు.

పైనెంబరు దావాలో రెండు మూడు ప్రతివాదులై ఉన్నారు మీకు సమను అమలు జరగని కారణం చేత శ్రీ కోర్టు వారు మీకు పేపర్ ద్వారా సమన్లు జారీ చేయుటకు ఆర్డర్ వేసి ఉన్నారు కావున పై దావాలో మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల తేది 04.09.2023 న ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు కానీ మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ వాదన తెలుపుకొనవలెను లేనియెడల పై దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 03-08-2023

ఇట్లు
పెండ్యాల శివహరి
షేక్ అనూష
అడ్వకేట్స్,ఒంగోలు

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.210/2021

పణిదపు సుధారాణి .....వాది
వర్సెస్
యద్దనపూడి నాగేశ్వరమ్మ .....ప్రతివాది

ప్రతివాది :
యద్దనపూడి నాగేశ్వరమ్మ భర్త లేట్ వెంకటేశ్వర్లు, ఆర్/ఓ. కొణిదెన రోడ్డు, మార్టూరు గ్రామం, మార్టూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేది 07-08-2023 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు స్వయంగా గానీ, ప్లీడర్ దారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియ చేసుకొనగలరు. లేని ఎడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 07-08-2023

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9032270354

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.213/2020

గోనుగుంట శ్రీనివాసరావు .....వాది
వర్సెస్
మొగల్ మాలిన్ .....ప్రతివాది

ప్రతివాది :
మొగల్ మాలిన్ భర్త బాషావలి, ఆర్/ఓ. త్రిపురాంతకం గ్రామం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేది 18-08-2023 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు స్వయంగా గానీ, ప్లీడర్ దారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియ చేసుకొనగలరు. లేని ఎడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 18-08-2023

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9032270354

శింగరాయకొండలో భారీ చోరీ

- వేసిన తాళాలు వేసినట్టే ఉన్నా..
- 4 లక్షల నగదు,12 సవర్ల బంగారం మాయం
- అన్ని కోణాలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ గ్రామ పంచాయతీలోని బైరాగి మాన్యంలో బుధవారం రాత్రి దొంగలు పడి డబ్బులు, బంగారం దోచుకొని పోయిన సంఘటన జరిగింది. బైరేగిమాన్యం 2వ లైన్‌లో నివాసం ఉంటున్న షేక్ రజియా భర్త అబ్దుల్ అహమ్మద్ కుటుంబ సభ్యులు సాయంత్రం 6 గంటల తర్వాత పాకల గ్రామంలో ఉన్న కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లారు. బుధవారం రాత్రి 9 గంటల తర్వాత చుట్టుపక్కల ఇంటివారు పాకల్లో ఉన్న షేక్ రజియాకు ఇంట్లో తలుపులు తీసి ఉన్నాయని సమాచారాన్ని చేరవేశారు. అక్కడ నుంచి రాత్రి సమయంలో హుటాహుటిగా వచ్చి ఇంటిని పరిశీలించుకోగా. వెనకవైపు నుంచి వచ్చి బీరువాలో ఉన్న 4 లక్షల నగదు, 12 సవర్ల బంగారాన్ని తీసుకెళ్లినట్లు గుర్తించారు. దీంతో వారు 100కి ఫోన్ చేయగా సింగరాయకొండ ఎస్ఐ టి.శ్రీరామ్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం సిఐ దాచేపల్లి రంగనాథ్ కూడా హుటాహుటినా వచ్చి ఇంటిని పరిశీలించి చుట్టుపక్కల వారిని విచారించారు. అప్పటికే బుధవారం అర్ధరాత్రి కావడంతో షేక్ రజియా ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేశారు. గురువారం జిల్లా అడిషనల్ ఎస్పీ క్రైమ్ శ్రీధరరావు ఇంటిని పరిశీలించారు. వేసిన తలుపులు వేసినట్లే ఉన్నాయని, ఇది ఎవరో కావాలని చేశారని అనుమానాలు వ్యక్తం చేశారు. ఒంగోలు నుంచి క్లూజ్ టీం సిబ్బంది కూడా వచ్చి వెనుక తలుపు ముందు తలుపు బీరువా మీద ఉన్న వేలు ముద్రలను తీసుకొని వెళ్లారు. గురువారం మరోసారి సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ టి.శ్రీరామ్, ఏఎస్ఐ మహబూబ్‌బాషా దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించి వివరాలను సేకరిస్తున్నారు. వేసిన తలుపులు వేసినట్లే ఉండి భారీ దొంగతనం జరగటంపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ మొదలుపెట్టారు.

బీరువా పగులకొట్టి ఉన్న దృశ్యం

ప్రమాదంలో గాయపడిన అజయ్

లారీ, బైక్ ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-ముండ్లమూరు

లారీ, మోటార్ సైకిల్ ఢీకొని యువకుడికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని ఉల్లగల్లు గ్రామం వద్ద గురువారం జరిగింది .వివరాల్లోకి వెళితే దొనకొండ మండలం తెల్లబాడు గ్రామానికి చెందిన బి అజయ్ అద్దంకి నుండి తన ద్విచక్రవాహనంపై దొనకొండ వెళుండగా దర్శి నుండి అద్దంకి వైపు వెళ్తున్న కూల్ డ్రింక్స్ లారీ ఉల్లగల్లు గ్రామం వద్ద ఢీకొట్టడంతో అజయ్ ద్విచక్రవాహనం లారీ కిందకు దూసుకెళ్లింది. క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించినట్లు తెలిపారు. లారీని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై వెంకటకృష్ణయ్య తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని బొట్లపాలెం పొలాలలో లక్కవరం గ్రామానికి మోటారు సైకిల్ మీద ముగ్గురు యువకులు వెళ్తుతుండగా అదుపు తప్పి మోటారు సైకిల్ పడటంతో వెంకటేష్ (18) అనే యువకుడు మృతి చెందాడు. దరిశి మండలం తానాచింతలకు చెందిన ముగ్గురు యువకులు మోటారు సైకిల్ మీద తాళ్ళూరు మండలం లక్కవరంకు వెళుతుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. కోటేష్ అనే యువకుడికి బలమైన గాయాలు కాగా దరిశి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. పవన్‌కుమార్‌కు చిన్న స్వల్ప గాయాలు అయ్యాయి. పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దరిశి పోలీసులు కేసు నమోదు చేశారు.

క్రైమ్ కాలమ్

తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-వెలిగండ్ల

తల్లి బిడ్డకు పాలివ్వడం ఆటంకం కారాదని ప్రకాశం జిల్లా ఎన్‌బిసిసి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గురువారం వెలిగండ్ల మండల కేంద్రంలోని తాడివారిపల్లి, మొగళ్లూరు బూడిదపాలెం అంగనవాడి సెంటర్‌లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ వెలిగండ్ల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లి పాల విశిష్టత గురించి వివరించారు. శిశువుకు పాలివ్వడం వలన తల్లికి మానసిక తృప్తి లభిస్తుందని శిశువు పట్ల గాఢమైన ప్రేమ ఏర్పడుతుందని, తల్లి పాలు అధికంగా తాగించటం వల్ల తల్లుల్లో పాల ఉత్పత్తి అధికమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ వెలిగండ్ల ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గంధం శామ్యూల్ గెర్షోమ్, ఏఎన్ఎం నిర్మలకుమారి, ఎన్‌బిసిసి సెల్ జిల్లా సభ్యులు గుడ్ హెల్ప్ రమేష్‌బాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోషణ ఎంతో మేలు

ప్రజాశక్తి-దర్శి

చిన్నారులు, బాలింతలు, తల్లులు, గర్భిణ స్త్రీలు పోషణ తప్పనిసరిగా తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కొర్లమడుగు సర్పంచ్ బత్తుల సుబ్బలక్ష్మి సుబ్బారెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని కొర్లమడుగు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో టిహెచ్ఆర్ పోషణ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోషక పదార్థాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నారాయణ, అంగన్‌వాడీ కార్యకర్త నాగలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీసాధన విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మార్కాపురం

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం విడుదల చేసిన డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు 94 శాతం సగటు ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో షేక్ హుస్సేన్‌బాషా, బీకాం జనరల్ విభాగంలో షేక్ సుహేల్ అహ్మద్‌లు అత్యున్నత శ్రేణి మార్కులతో అగ్ర స్థానంలోనిలిచినట్లు తెలిపారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో షేక్ హుసేన్ బాష, షేక్ ఆదామ్‌బాషా, పెండ్యాల శ్రీకాంత్, పోరెడ్డి లక్ష్మీజ్యోత్స్న, తేలుకుట్ల అనూష, బండారు లక్ష్మి కళ్యాణి, షేక్ రబ్బాని, కోటపాటి యోగేశ్వరరావు, భూసారపు వంశీకృష్ణ, గొట్టెముక్కుల సుమతి, తంగిరాల కోటిరెడ్డి, దండా సూర్య నారాయణరెడ్డి, దొండపాటి సుబ్బారెడ్డి, నారి యేసు మరియమ్మ నూరు శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి.రాజగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వికెఆర్‌కె ప్రసాద్, కృష్ణారెడ్డి, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, జివిఎల్ రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, ప్లేస్‌మెంట్ సెల్, సాక్, అకడమిక్ కో ఆర్డినేటర్లు కె.పవన్‌కుమార్, డాక్టర్ ఎం.శేషుకుమార్, డాక్టర్ పి.రామకృష్ణప్రసాద్, సిబ్బంది అభినందించారు.

94 పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రంలో గురువారం కిలో పొగాకు సరాసరి ధర కిలో రూ.257.65పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు. కట్టావారిపాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు 1,213 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1,119 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల 94 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.270, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.257.65 పలికింది.

సురేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని పెదకండ్లగుంట సచివాయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సురేష్‌కు ఒంగోలు కోర్టులో జుడిషియల్ డిపార్టుమెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం వచ్చింది. అందులో భాగంగా కార్యాలయంలో సురేష్‌ను శాలువా, పూలమాలతో గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమణమూర్తి, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి కురిచేడు

గొర్రెలు మేతకు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా చూడాలని ఎపి గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, రైతు సంఘం దర్శి డివిజన్ కార్యదర్శి సందు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కురిచేడు పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 77 లో ఆక్రమణకు గురైన ఉసుళ్ల బండ కవడం డొంక బాటన ప్రజా సంఘాల నాయకులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెం.77లో 19 ఎకరాల అసైన్‌మెంట్ భూమి ఉన్నదని, ఈ భూమి గుండా పూర్వం నుంచి ఉసుళ్ల దండి బాట కొండకు పోవుటకు దారి ఉందన్నారు. ఆ దారిలో ఆవులు, గేదెలు, గొర్రెలు మేపుకొనడానికి తోలుకవెళ్లేవారని తెలిపారు. గతంలో మేరువ పెద్దిరెడ్డి సర్పంచ్‌గా ఉన్న కాలంలో ఈ భూమిని బినామీ పేర్లతో తమ బంధువులకు పట్టాలు చేయించి దారిని కూడా ఆక్రమించినట్లు తెలిపారు. దీంతో మేకలు, గొర్రెల కాపరులు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. అనంతరం రెవిన్యూ సీనియర్ సహాయకులు వెంకటరావుకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో తెల్లమేకల ఆంజనేయులు, ముప్పా శ్రీను, రావులపల్లి గాలెయ్య, బొరిగొర్ల పెద్ద గాలి వెంకటయ్య, తెల్లమేకల పుల్లయ్య, ముప్పా గిరిబాబు, బొరిగొర్ల పెద్ద వెంకటయ్య, ముప్పా చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


మండల రెవిన్యూ అధికారికి అర్జీ ఇస్తున్న గొర్రెల, మేకల పెంపకందార్లు

విద్యార్థులకు అభినందనలు

సింగరాయకొండ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన 5వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో పిఎన్‌సిఎ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. బి.కామ్ కంప్యూటర్స్ విభాగం 98శాతం ఉత్తీర్ణత, బిఎ (ఇహెచ్‌పి) విభాగంలో 100శాతం ఉత్తీర్ణత, బిఎ (టిహెచ్‌పి) విభాగంలో 98శాతం ఉత్తీర్ణత సాధించారు. యూనివర్సిటీ స్థాయి ర్యాంకులను సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ గీతరాణి, కళాశాల ప్రిన్సిపల్ డి.నాగేశ్వరావు అభినందించారు.

అమృత డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన 5వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో అమృత డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. బి.కాం కంప్యూటర్స్ విభాగంలో కొల్లిపల్లి లావణ్య 87శాతం, కంసాని శ్రావణి 85శాతం, బైనబోయిన పూజిత 85 శాతం సాధించారు. యూనివర్సిటీ స్థాయి ర్యాంకులను సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేశవరపు వెంకటశేషమ్మ, కళాశాల ప్రిన్సిపల్ గొల్లపోతు నరసింహారావు తదితరులు అభినందించారు.

36 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని కె.ఉప్పలపాడు పంచాయతీలో ఉన్న 29వ రేషన్‌షాపుపై ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు గురువారం నాడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో షాపులో ఉండవల్సిన దానికన్న ఎక్కువ బియ్యం ఉన్నట్లుగా గుర్తించారు. 1వ తేది నుంచి బియ్యం పంపిణీ జరుగుతుండగా 3వ రోజు అయిన గురువారానికి షాపులో ఉండవల్సిన స్టాకు రేషన్‌బియ్యం కంటే అధికంగా 36 బస్తాలు ఉన్నట్లు వారి గుర్తించారు. షాపులో ఉన్న స్టాకును స్వాధీనం చేసుకొని షాపు నిర్వాహకుడిపై 6ఎ కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు తెలిపారు. అదనంగా ఉన్న సరుకును ఇతర షాపులకు తరలించి అమ్మాల్సిన బియ్యాన్ని వేరే షాపువారి ద్వారా అమ్మించడం జరుగుతుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ ఈడిటి సిహెచ్ కృష్ణమోహన్, ఒంగోలు ఈడిటి ఆర్ఐఎస్.కృష్ణమోహన్, ఒంగోలు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ యు.శ్రీనివాసరావు ఉన్నారు.

సచివాలయ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే సచివాలయ వ్యవస్థ ముఖ్య ఉద్దేశ్యమని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వద్దిమడుగులో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యం సచివాలయ వ్యవస్థ ద్వారానే సాధ్యమన్నారు. మండల కేంద్రానికి రాకుండానే సచివాలయం ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకునేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ పిన్నిక పిచ్చయ్య, ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ, రేగడపల్లి సింగిల్ విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ సూరవరపు పెద్దవెంకటరెడ్డి, వైకాపా మాజీ మండల కన్వీనర్ రాచమల్ల వెంకటరామిరెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ బద్రి వెంకటరామ, వైసిపి నాయకులు కల్లం దిబ్బారెడ్డి, వాగుమడుగు మాజీ ఎంపీటీసీ మంచికల చిన్నకోటేశ్వరరావు, జిల్లా స్టీరింగ్ కమిటీ ఎస్సీసెల్ నాయకులు సిరుగురి కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా ఎమ్మెల్యే రఘుపతి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల

ఎమ్మెల్యే కోన రఘుపతి 65వ జన్మదినోత్సవ వేడుకలు ఆయన స్వగృహంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ నేతకు శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమాన జనం కోన రఘుపతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి కార్యకర్తలు, నాయకులు, డ్వాక్రా సంఘాల మహిళలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 6గంటల నుండి అభిమాన జనం మధ్యాహ్నం రెండు గంటల వరకు అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వస్తూనే ఉన్నారు. అనేకమంది గజ మాలలతో సత్కరించారు. తమ నేతను కలిసి పుష్పగుచ్ఛాలతో తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

దొంగ ఓట్లు లేకపోతే దగ్గుబాటి గెలిచేవారు

- నియోజకవర్గంలో 40వేల దొంగ ఓట్లు
- ఆమంచి సంచలన కామెంట్స్

మాట్లాడుతున్న ఆమంచి కృష్ణమోహన్

ప్రజాశక్తి-పర్చూరు

నియోజకవర్గంలో ఉన్న దొంగ ఓట్లపై వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం 40వేల దొంగ ఓట్లను చేర్పించిందని ఆరోపించారు. డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1500 ఓట్ల తేడాతో ఓడిపోవటానికి ఇదే ప్రధాన కారణం అన్నారు. దొంగ ఓట్లు లేకపోతే దగ్గుబాటి 15వేల మెజార్టీతో గెలిచేవారని జోస్యం చెప్పారు. జగనన్న సురక్ష విజయవంతమైన సందర్భంగా ఆయన స్థానిక వైసిపి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. 2014 ఎన్నికలకు ముందు 20 వేలు, 2019ఎన్నికలకు ముందు 20వేల ఓట్లను టీడీపీ నాయకులు అప్పటి డేటా ఎంట్రీ ఆపరేటర్ల సహకారంతో దొంగ ఓట్లు చేర్పించినట్లు ఆరోపించారు. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్, వైసీపీ మధ్య వైరం ఉన్న తరుణంలో దానిని అదునుగా చూసుకొని టీడీపీ భారీ ఎత్తున దొంగ ఓట్లను చేర్పించిందన్నారు. ఒక్క కారంచేడులోనే 2600 దొంగ ఓట్లు ఉండటంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తిమిడిదపాడులో కూడ 300 దొంగ ఓట్లు ఉన్నాయని అన్నారు. పెళ్లయి వెళ్లిపోయిన వారి ఓట్లు కూడ ఇంకా పుట్టింటి దగ్గరే ఎలా ఉంటాయని ప్రశ్నించారు. విదేశాల్లో ఉన్న వారి దొంగ ఓట్లు మూడు వేలు వరకు ఉన్నాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న వారి దొంగ ఓట్లు 14వేలు ఉన్నాయని తెలిపారు. ఆస్తులు, ఆధార్ కార్డులు ఇక్కడ ఉన్నంత మాత్రాన ఇక్కడే ఓటు ఉండాలనే నిబంధన ఏమి లేదన్నారు. మనం ఎక్కడైతే నివాసం ఉంటామో అక్కడే ఓటు హక్కు ఉండాలని వివరించారు. జులై 21 నుండి ఆగస్ట్ 21 వరకు బిఎల్వోఓలు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలో సవరణల గురించి విచారణ చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చట్టబద్ధంగా ఉండాలన్నారు. చనిపోయిన వారి ఓట్లు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బిఎల్వోఓలు ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోకల కృష్ణమోహన్, కఠారి అప్పారావు, పఠాన్ కాలేష, జంగా అనిల్, ఆకుల హేమంత్, సుబ్బారావు, దండా చౌదరి పాల్గొన్నారు.

డాగ్స్ కెన్నెల్స్ నిర్మాణానికి క్వార్టర్స్ పరిశీలన

నేర పరిశోధనలో జాగిలాల పాత్ర కీలకమన్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

నేర పరిశోధనలో జాగిలాల పాత్ర కీలకమని, పోలీస్ శాఖకు జాగిలాలు విశేష సేవలు అందిస్తున్నాయని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ దగ్గర నిరుపయోగంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ ను గురువారం పరిశీలించారు. వాటిలో ఒక క్వార్టర్‌ను డాగ్స్ కెన్నెల్స్ నిర్మించేందుకు అనుకూలంగా తగిన మార్పులు చెయ్యాలని పోలీస్ అధికారులకు సూచించారు. తీవ్రమైన నేరాలు జరిగినప్పుడు, మిస్టరీగా మారిన కేసుల్లో నిందితుల ఆచూకీ కనుగొనడంలో జాగిలాలు పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. మనుషులకు సాధ్యం కాని పనిని జాగిలాలు సునాయాసంగా చేస్తామన్నారు. హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరిగిన సమయంలో నిందితులను పట్టించడం, పేలుడు పదార్థాలను జాగిలాలు గుర్తిస్తాయని అన్నారు. పోలీస్ జాగిలాలకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి, వాటికి అన్ని సౌకర్యాలు కల్పించడానికి, వాటిని సంరక్షించే సిబ్బంది ఉండటానికి వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ దగ్గరలోని పోలీస్ క్వార్టర్స్ ను పరిశీలించామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి టి వెంకటేశులు, ఏఆర్డిఎస్పి ఎండి హెచ్ ప్రేమ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాస్, రూరల్ సిఐ జి వేణుగోపాలరెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఎల్ వీరనాయక్, అడ్మిన్ ఆర్ఐ ఎల్ మన్మధరావు, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్, వెదుళ్ళపల్లి ఎస్సై నాగశ్రీను పాల్గొన్నారు.

క్వార్టర్లు పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - మేదరమెట్ల

జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో అద్దంకి ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య మాట్లాడారు. జూన్ 23 నుండి జూలై 31వరకు 15004 సచివాలయాల ద్వారా లక్ష 46వేల కుటుంబాలకు ఉపయోగం జరిగిందన్నారు. 93.5 లక్షల మందికి ధృవీకరణ పత్రాలను అందజేశారని తెలిపారు. వీటిలో 97% పరిష్కారం జరిగి పత్రాలు పొందారని తెలిపారు. 1.69లక్షల మంది వాలంటీర్లు, 1200మందికి పైగా మండల అధికారులు పాల్గొన్నారని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ సేవ చేసిన ప్రభుత్వంగా చరిత్రలో జగన్ నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సాదినేని ప్రసన్నకుమారి, కన్వీనర్ సాదినేని మస్తాన్‌రావు, బల్లికురవ మండల కన్వీనర్ చింతల పేరయ్య, మండల ఉపాధ్యక్షులు గోనుగుంట నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ బోనిగల మధు, మాజీ ఎంపీపీ అన్నెం అంజిరెడ్డి, జజ్జర ఆనందరావు, రావి శ్రీధర్, డాన్ శ్రీను పాల్గొన్నారు.

80 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - చీరాల

పట్టుబడ్డ రేషన్ బియ్యం ఆటో

కారంచేడు పంచాయతీ కాలువ సెంటర్లో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఒక ఆటోలో ఉన్న 80బస్తాలు రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. గురువారం తెల్లవారు జామున చీరాలలోని రేషన్ దుకాణాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని గోపి అనే ఆటో డ్రైవర్ పర్చూరు వైపుకు తరలిస్తున్నాడు. కారంచేడులో ముందస్తు సమాచారం మేరకు కాపు కాసిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆటోను అడ్డగించారు. దానిలో ఉన్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ బియ్యం బస్తాలను పర్చూరులోని ఒక రైస్ మిల్లుకు తరలించి భద్రపరిచినట్లు తెలిపారు. ఆటోను, డ్రైవర్‌ను కారంచేడు పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ శరత్, పర్చూరు ఎస్ఐ సురేష్ తెలిపారు. దీనిపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

హైకోర్టు తీర్పు పట్ల హర్షం

ప్రజాశక్తి - వేటపాలెం

నివేశ స్థలాల లబ్ధిదారులకు మేలు జరిగే విధంగా హైకోర్టు తీర్పు ఇవ్వటం పట్ల పలువురు లబ్దిదారులు హర్షవర్తం చేశారు. మండలంలోని చల్లారెడ్డిపాలెంలో నాయినిపల్లి రెవిన్యూ విలేజ్ సర్వే నంబర్ 75/3 లే అవుట్‌లో లబ్ధిదారులు గురువారం సంబరాలు చేసుకున్నారు. హైకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా లే అవుట్ స్థలంలో సంబంధిత 107మంది లబ్ధిదారులు ఆనందోత్సహాల మధ్య టపాసులు కాల్చుకొని మిఠాయిలు పంచుకున్నారు. 2003 నుండి గత 20సంవత్సరాలుగా తీరని కలగా మిగిలిపోయిన ఈ నివేసన స్థల పట్టాలు హైకోర్టు తీర్పుతో క్లియరెన్స్ రావడం ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ గత కొన్ని రోజులుగా గోతులగా వున్న స్థలాన్ని చదును చేయించారని అన్నారు. ఈ స్థలంపై రెండు రోజుల క్రితం మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణమోహన్ స్థలంలోకి వచ్చి ఇక్కడ సౌన ఉందని, దీనికి సంబంధించిన పట్టాలు ఇవ్వటానికి వీలులేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమంచి అనుచరులతో హైకోర్టును ఆశ్రయించడం దుర్మార్గపు చర్యగా లబ్ధిదారులు పేర్కొన్నారు. తాము కరణం బలరామకృష్ణమూర్తి, కరణం వెంకటేష్‌కు రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి లేళ్ళ శ్రీధర్, కర్ణ లక్ష్మారావు, గుత్తి విశ్వేశ్వరరావు, కాగిత ఆనందరావు, బొనిగల ఇంతులు, పృథ్వి చంద్రమోహన్, బొడ్డు సుబ్బారావు, కర్ణా ప్రసాద్, లబ్దిదారులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న పోరాట కమిటి ప్రతినిధులు

నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

కుందేరులో వ్యర్థ రసాయనాలు విడుదల చేస్తున్న డయింగ్‌ల నిర్వాహకులపై ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని కుందేరు డ్రైన్ అభివృద్ధి పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఈపురిపాలెం, పేరాల, వెంగళరావు నగర్ ప్రాంతాలలో కుందేరు డ్రైన్ అభివృద్ధి పోరాట కమిటీ నాయకులు గురువారం పర్యటించారు. కుందేరులో నీరంతా కలుషితం అవుతుందని అన్నారు. డయ్యింగుల నుండి వస్తున్న వ్యర్థ రసాయన జలాలను కుందేలులోకి వదలడం వల్ల నీరంతా విషమంగా మారి దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. కుందేరుకు ఇరువైపులా ప్రజలు చర్మవ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. కుందేరు రోజు రోజుకు అన్యాక్రాంతం అవుతుందని అన్నారు. ఈ ప్రాంత మురుగునీరు అంతా కుందేరులో చేరుతోందని అన్నారు. అక్రమ కట్టడాలను ప్రభుత్వ అధికారులు గుర్తించి తొలగించాలని కోరారు. వరదల సమయంలో వచ్చే వరదనీళ్లను కుందేరు నుండి సముద్రానికి వెళ్లే విధంగా పారుదల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వరద బారిన పడకుండా కుందేరు పారుదల కల్పిస్తే సముద్రానికి నీళ్లు వెళతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి నాయకులు గుమ్మడి యేసు రత్నం, ఎన్ బాబురావు, శీలం వెంకటేశ్వర్లు, ఊటుకూరు వెంకటేశ్వర్లు, లింగం జయరాజ్, రమణ, ముసలయ్య పాల్గొన్నారు.

పాదయాత్రకు ఇన్‌ఛార్జిగా నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ఉమ్మడి గుంటూరు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గానికి ఇన్చార్జిగా బాపట్ల నియోజకవర్గం టిడిపి బాధ్యులు వేగేశన నరేంద్ర వర్మను నియమించినట్లు టిడిపి వర్గాలు తెలిపాయి. పెదకూరపాడు నియోజకవర్గం ముఖ్య నేతలతో లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహిణపై నరేంద్ర వర్మ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. యువగళం పాదయాత్రలో చేపట్టాల్సిన విధివిధానాలపై ఆ నియోజకవర్గ టిడిపి నాయకులతో సమీక్షించారు. లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై నాయకులకు నరేంద్ర వర్మ సూచనలు చేసినట్లు తెలిపారు.

టీస్టాల్ ప్రారంభిస్తున్న మోపిదేవి

మద్రాసు టీస్టాల్ ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని నల్లూరు హాస్పటిల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ టీస్టాల్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త, రాఘవ విద్యానిలయం అధినేత, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి మోపిదేవి శ్రీనివాసరావు ప్రారంభించారు. వినియోగదారులను చిరునవ్వుతో స్వాగతించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దామెర్ల రాజారావు, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ షేక్ జమీర్, హెూటలు నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధే పాలవెల్లువ లక్ష్యం

ప్రజాశక్తి - రేపల్లె

పశుపోషకుల ఆర్థికవృద్ధే లక్ష్యంగా జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని తహసీల్దార్ డి మల్లికార్జునరావు అన్నారు. పాల వెల్లువ పథకంపై ఎంపిడిఒ కార్యాలయంలో పశు సంవర్ధకశాఖ అధికారులతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకం ఉద్దేశ్యంను పశుపోషకులకు వివరించి వినియోగించుకునేలా చైతన్యపరచాలని అన్నారు. పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలపాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివపార్వతి, ఈవోపిఆర్డీ మల్లికార్జునరావు, పశువైద్యులు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

దరఖాస్తులుకు ఆహ్వానం

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిసిపాడు మండలంలోని దైవాలరావురు గ్రామంలో ఒక వాలంటీర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్లు ఎంపిడిఒ డి సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పోస్టు ఎస్సీ కేటగిరికి చెందినట్లు, ఈనెల 4 నుండి 9 వరకు దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. ఆసక్తి కలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి

పౌష్టికాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందినప్పుడే తల్లి, బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని సర్పంచ్ తుపాలకుల దీపిక అన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను మండలంలోని తుమ్మల అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె గురువారం పంపిణీ చేశారు. గర్భస్థ సమయం నుంచి ప్రసవం అనంతరం చిన్నారికి 5వ సంవత్సరం వచ్చేవరకు చిన్నారులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకై నిరంతరం అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తాయని అన్నారు. పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేటేరు పంచాయతీలో సర్పంచ్ కనపర్తి వసుమతి, మండల ఉపాధ్యక్షురాలు రావు నెహ్రూలక్ష్మి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు తుపాలకుల సురేష్, కనపర్తి రవికిరణ్, రావు ప్రభాకరరావు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

గడపగడపకూలో మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజల సంక్షేమమే ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రజలకు ఏమైన సమస్యలున్నా, అర్హులై ఉండి పథకాలు అందక పోయినా తమకు తెలియ ుజేయాలన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయ కత్వంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారడాన్ని జీర్ణించలేక పచ్చ నేతలకు కంటి మీద కునుకు ఉండటం లేదన్నారు. చంద్రబాబు పాలనలో పారిశ్రామిక అభివద్ధి అంటే కేవలం కాగితాల మీదనే జరిగేదని విమర్శిం చారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఏటా రూ. వేల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అవుతున్నట్లు వెల్లడించారు. టిడిపి నాయకుల చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచి దండా బాదర్‌రెడ్డి, డిఎల్‌డిఒ సాయికుమార్, ఇఒఆర్‌డి రాజశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'మైన్ డైమండ్స్' షో ప్రారంభం

మైన్ డైమండ్స్ షోను ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో 'మైన్ డైమండ్స్' షో, వజ్రాభరణాల ప్రదర్శనను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె వజ్రాభరణాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా షోరూం హెడ్ మనోజ్ మిచెల్ మాట్లాడుతూ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాలను ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. ఈనెల 2 నుంచి 9 వరకూ డైమండ్ షో ప్రదర్శన కొనసాగుతుందన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 10 నాణ్యమైన వాగ్ధానాలను అంది స్తోందన్నారు. ఖచ్చితమైన తయారి ధర, రాళ్ల బరువు మరియు ఆభరణాల రాళ్లతో విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవతకాలపు ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ, బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరుశాతం బిఐఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన హెచ్‌యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ,జిఐఎ ధృవీకరించిన వజ్రా భరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతయుతమైన మూలల నుంచి బంగారం సేకరణ లాంటి వాగ్ధానాలను అందిస్తోందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ డైమండ్ షో ప్రదర్శనను సందర్శించి, వారి అభిరుచులను చాటుకోవాలని ఆయన కోరారు.

మణిపూర్‌లో మారణహోమాన్ని ఆపాలి

మైనంపాడులో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బంకా పద్మ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో హిం సాకాండన ం,మారణహోమాన్ని అరికట్టి శాంతి నెలకొల్పాలని కోరుతూ మండల పరిధిలోని మైనంపాడు గ్రామంలో విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కొవ్వొ త్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బంకా పద్మ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని ఖనిజ సంపదను కాజేసేందుకు కార్పొరేట్ శక్తులు, మనువాదులు కలిసి గిరిజనులను వారి నివాస ప్రాంతాల నుంచి తరిమేసేందుకు రెండు తెగల మధ్య చిచ్చు పెట్టి మంటరాజేసి మణిపూర్ రాష్ట్ర, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు చలి కాచుకుంటున్నాయని విమర్శించారు. భేటీ పడావో,భేటీ బచావో అని చెబుతూ భేటీలను నగ్నంగా ఊరేగించి, సామూహిక హత్యాచారాలు చేస్తున్నా కల్లప్పగించి చూస్తున్నారని విమర్శించారు. విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు కిలారి పెద్దబ్బాయి మాట్లాడుతూ ప్రార్థనా మందిరాలను కూల్చి, హత్య లాంటి దమకాండను భారత దేశ చరిత్రలో ఎన్నడూ చూడలేదన్నారు. ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు భాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి,దేశ ప్రధానమంత్రి రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయ ంకులు అద్దంకి ఏసుమణి, రైతుసంఘం మండల కార్యదర్శి కె. హనుమంతరావు, సిఐటియు నాయకులు బి. సుబ్బారావు, ఎ.భగత్ సింగ్, టి.అంజయ్య, ఆర్.పాపారావు విజ్ఞాన కేంద్రం బాధ్యులు షేక్ కమాల్, షేక్ నాయబ్, ఫాస్టర్లు ,హిమామ్ పాల్గొన్నారు.

విద్యార్థులలో

శాస్త్రీయతను పెంపొందించాలి : ఎస్ఎఫ్ఐ

ఒంగోలు కలెక్టరేట్ : పాఠశాల, కళాశా లలో సనాతన ధర్మ ప్రచారాన్ని ప్రారం భిస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.విజయ్, సిహెచ్ వినోద్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా అన్నవరం నుంచి పాఠశాల, కళాశాలలో సనాతన ధర్మ ప్రచారం చేస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించడం రాజ్యాం గానికి వ్యతిరేకమన్నారు. పాఠశాల, కళాశాలలో భిన్న మతాలు భిన్న సంస్కృ తులకు చెందిన విద్యార్థులు చదువుతూ ఉంటారని, వారందరిలో శాస్త్రీయ దకృథాన్ని, లౌకికవాదాన్ని పెంపొంది ంచాలన్నారు. మత కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యా ప్రమా ణాలు తగ్గిపోంతాయని తెలిపారు. ఇప్పటికే కేంద్రంలో బిజెపి కొత్తగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం అమలుతో విద్యా రంగంలో అశా స్త్రీయతను, మూఢత్వాన్ని విద్యార్థులపై రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలిస్తున్న కమిషనర్

కమిషనర్ విస్తృత పర్యటన

ప్రజశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు నగరంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. తొలుత ఇందుర్తి నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టిని పరిశీలించారు. పిల్లలకు అందజేస్తున్న పౌష్టికాహారం, ఆటలు, విద్య గురించి ఆరా తీశారు. సెంటర్ల నిర్వహణ పటిష్టంగా ఉండాలని, విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం కరవది డొంకలోని ముక్తి నూతలపాడు సచివాలయాన్ని సందర్శించారు. వైఎస్ఆర్ కాపునేస్తం సోషల్ ఆడిట్ లిస్టును, హాజరు పట్టీ, రికార్డులను పరిశీలించారు. వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంతో మెలగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ముక్తి నూతలపాడులోని ఎంపిపిఎస్ స్కూల్‌ను పరి శీలించారు. అనంతరం విద్యార్థులు, టీచర్లతో ముఖాముఖి నిర్వహించారు. పాఠ్యాంశాలపై చర్చించారు. బడిఈడు పిల్లలంతా పాఠశాలకు వచ్చేలా చూడాలని, డ్రాప్ అవుట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శితో మాగుంట

పొగాకు పంట ఉత్పత్తి పరిమాణం పెంచండి

వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శిని కోరిన మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్‌లో 2023-24 పంట సీజన్‌లో వర్జీనియా పొగాకు పంట ఉత్పత్తి పరిమాణాన్ని 170 మిలియన్ కిలోలకు పెంచాలని కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి రాకేష్ అగర్వాల్‌ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరారు. పొగాకు రైతులతో కలసి కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి రాకేశ్ అగర్వాల్‌ను ఢిల్లీలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ గత వారంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల పొగాకు రైతు ప్రతినిధులు తనను ఒంగోలులో కలిశారన్నారు. 2023-24 పంట సీజన్‌కు ఆంధ్రప్రదేశ్ లో వర్జీనియా పొగాకు ఉత్పత్తి పరిమాణం గత ఏడాది మాదిరిగానే 142 మిలియన్ కిలోలుగా జులై 18న పొగాకు బోర్డు తీర్మానించిందన్నారు. పొగాకు ఉత్పత్తి వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని, గిరాకీ ఎక్కువగానే ఉందన్నారు. రైతుల అభిప్రాయాలను బోర్డుకు తెలియజేసి 170 మిలియన్ కిలోలకు పెంచే ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో పండే వర్జీనియా పొగాకుకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గిరాకీ ఉందని, ఇప్పటికీ పొగాకు అవసరం, ఎగుమతుల డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. ఉత్పత్తి పరిమాణాన్ని పెంచితే పొగాకు రైతులకు మంచి లాభదాయకమే గాక ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందన్నారు. ఇందుకు కేంద్ర వాణిఖ్య శాఖ అదనపు కార్యదర్శి రాకేశ్ అగర్వాల్ సానుకూలంగా స్పందించి ఈ విషయమై తగిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

ఘనంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

ప్రజాశక్తి-దర్శి

దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ జన్మదిన వేడుకలను అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి గడియార స్తంభం సెంటర్‌లో నాయకులు సహకారంతో మండల జెసిఎస్ ఇన్‌ఛార్జి, తూర్పు వెంకటాపురం పిఎసిఎస్ చైర్మన్ బత్తినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాటకచ్చేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేణుగోపాల్ కేక్ కట్ చేసి మాట్లాడారు. అనంతరం నాయకులు, అభిమానులు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను శాలువాలతో, గజమాలలతో సత్కరించారు. చందలూరు లోని శ్రీలక్ష్మినరసింహస్వామి గుడిలో, చలివేంద్రం వద్ద శ్రీ వేంకటేశ్వరస్వామి గుడిలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. కాశినాయన ఆశ్రయంలో ఎలక్ట్రికల్ వంట తయారీ మిషన్‌ను ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ అందించారు. మోడల్ స్కూల్ విద్యార్థులకు కిట్లు పంపిణి చేశారు. కాశీనాయన, షిర్డిసాయిబాబా, వెంకటరమణ వృద్ధాశ్రమాలలో వృద్ధులకు అన్నదానం చేశ్యారు. దుప్పట్లు పంపిణి చేశారు. అనంతరం రూ. 20.29 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రారంభించారు. వైఎస్ఆర్ పంటల బీమా పథకం కింద రూ. 20,57,15,124 రూపాయల చెక్‌ను రైతులకు అందజేశారు. అనంతరం దర్శి ప్రభుత్వ వైద్యశాలలో నిర్మించిన 50 పడకలను ప్రారంభించారు. 6వ వార్డు కౌన్సిలరు నారాయణమ్మ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వైసిపి అభిమానులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మద్దిశెట్టి శ్రీధర్, మద్దిశెట్టి రవీంద్ర, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, నారపరెడ్డి, రాష్ట్రకార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మిత అంజిరెడ్డి, ఎంపిపిలు గోళ్లపాటి సుధారాణి అచ్చయ్య, తాటికొండ శ్రీనివాసరావు, సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, బెల్లం కోటేశ్వరమ్మ చంద్రశేఖర్, జి.ఉషారాణి మురళీ, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, జెసిఎస్ మండల ఇన్‌ఛార్జులు బత్తినేని వెంకటేశ్వర్లు, మేడికొండ జయంతి, శ్రీనివాసరెడ్డి, పోలయ్య, నాయకులు మిల్లరు బుజ్జి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, యోగిరెడ్డి, సుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు, అభిమానులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు

గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిశీలన

ప్రజాశక్తి-మద్దిపాడు

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై 'యుద్ధభేరి' కార్యక్రమంలో భాగంగా ఈనెల 6న మండల పరిధిలోని మల్లవరం వద్ద ఉన్న గుండ్లకమ్మ ప్రాజెక్ట్ సందర్శనకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. అందులో భాగంగా గుండకమ్మ ప్రాజెక్టును ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, బిఎన్. విజయ్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా ఈనెల 1 నుంచి 10 వరకూ నారా చంద్రబాబు నాయుడు పలు ప్రాజెక్టులను సందర్శిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈనెల 6న మధ్యాహ్నం 2 గంటల సమయంలో గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలిస్తారని తెలిపారు. మధ్యాహ్న 3 గంటలకు బహిరంగసభ ఉంటుందన్నారు. ఒంగోలు, సంతనూతల పాడు, అద్దంకి నియోజకవర్గాలలోని టిడిపి నేతలు,కార్యకర్తలు, ముంపు గ్రామాల ప్రజలు పాల్గొని బహిరంగ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

పత్తి పంట పరిశీలన

ప్రజాశక్తి- అర్థవీడు

మండల పరిధిలోని దొనకొండ గ్రామంలో సాగు చేసిన పత్తి పంటను ఎఒ షేక్ మహమ్మద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ లేత పత్తి పంటలలో పచ్చ దోమ, మెగ్నీషియం లోపాలను గుర్తించారు. వాటి నివారణకు అగి టామి ప్రైడ్ 0.2 గ్రాముల లీటర్ నీటికి లేదా డైమో మెటాక్సిమ్ లేదా ఊలాల రసాయన మందులను పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. మెగ్నీషియం దాతులోపాల నివారణకు మెగ్నీషియం సల్ఫేట్ ఎకరానికి కేజీ చొప్పున పిచికారీ చేయాలన్నారు. పత్తి పంట ఏపుగా పెరగడానికి 19-19-19, పోలియార్ స్ప్రేయర్ కిలో, పొటాషియం నైట్రేట్ కిలో వంతున ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎ రవికాంత్, రైతులు పాల్గొన్నారు.

కోటేశ్వరమ్మకు ఎమ్మెల్యే స్వామి నివాళి

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పోతినేని సుబ్బారావు మాతృమూర్తి పోతినేని కోటేశ్వరమ్మ గురు వారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం గురించి తెలుసుకున్న కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి కోటేశ్వరమ్మ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దామా మురళి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జంగం గుంట్లలో డిపిఒ పర్యటన

ప్రజాశక్తి - కంభం రూరల్

మండల పరిధిలోని జంగం గుంట్ల గ్రామంలో డిపిఒ జివి.నారాయణ రెడ్డి గురువారం పర్యటించారు. అనంతరం జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష (స్వామిత) సర్వే సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైనల్ ఆర్ఒఆర్ పబ్లికేషనకు సంబందించి ఇకెవైసి ప్రక్రియను పరిశీలించి, సర్వే విధానం గురించి పంచాయతీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్‌లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శి , సర్వే టీం, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

హింసకు కారణమైన

మత్తు పదార్థాలను నిషేధించాలి

పోరుయాత్ర జాతా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మహిళలపై జరిగే హింసకు ప్రధాన కారణం మద్యం, మత్తు పదార్థాలేనని బెతూన్ నర్సింగ్ హోం వైద్యులు డాక్టర్ ఉదయిని తెలిపారు. పోరు యాత్ర జాతాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించి, జాతా ప్రధాన ఉద్దేశ్యాలను వివరించారు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ మాట విస్మరించిందని, మద్యాన్ని ఆదాయ వనరుగా ప్రభుత్వాలు భావించటం విచారకరమన్నారు. ఒకప్పుడు పెద్ద పెద్ద సిటీలకు పరిమితమైన మత్తు పదార్థాలు నేడు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాయన్నారు.వాటి ప్రభావంతో యువత జీవితాలు అధోగతి పాలవుతున్నాయన్నారు. మహిళలపై చిన్నారులపై దారుణాలు జరగటానికి మద్యం, మత్తు పానీయాలు, మత్తు పదార్థాలు ప్రధాన కారణంగా ఉంటున్నాయన్నారు. మద్యం, మత్తు పదార్థాలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించాలని, హింస నివారణకు కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అందుకు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఉదయిని, మహిళా నాయకులు

ఈ జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ ఐద్వా ఆధ్వర్యంలో జులై 28 నుంచి ఆగస్టు 8 వరకు జరిగే రాష్ట్ర జాతా ముగింపుగా ఈనెల 8న విజయవాడలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభ లో ఐద్వా జాతీయ నాయకురాలు బందా కారత్ ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు. మహిళలకు చిన్నారులకు రక్షణ కల్పించే చట్టాలను కఠినంగా అమలు చేయాలని, మనువాద భావజాలాన్ని అంతం చేయాలని, నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ద్వారా విచారణ జరిపి కఠినమైన శిక్షలు విధించాలని జాతా ప్రచారం చేస్తోందన్నారు. జాతా ఈనెల 5న మధ్యాహ్నం 12 గంటలకు గిద్దలూరులో ప్రవేశిస్తుందని తెలిపారు. అక్కడి నుంచి, మార్కాపురం లోని గడియారం స్తంభం సెంటర్ కు చేరుతుందని అక్కడ జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. 6వ తేదీ ఉదయం 8 గంటలకు కనిగిరిలో సభ, అక్కడ నుంచి కొండపి మండలం పెరిదేపిలో 11 గంటలకు సభ జరుగుతుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్‌లోను, మూడు గంటలకు ఒంగోలులోని 60 అడుగుల రోడ్డు జంక్షన్ లో సభ జరుగుతుందన్నారు. అనంతరం నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులో సభతో జిల్లాలో రాష్ట్ర జాతకు వీడ్కోలు పలుకుతామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్‌డి.షర్మిళ, జిల్లా నాయకులు ఆళ్ళ సీతా మహాలక్ష్మి, బి.రాజ్య లక్ష్మి, కె.రాజేశ్వరి, బి.పెద్ద గోవిందమ్మ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో ప్రయోజనం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

'జగనన్న సురక్ష'తో అనేక మందికి ప్రయోజనం కలిగిందని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. జగనన్న సురక్ష పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 95 లక్షల మందికి ప్రయోజనం కలిగిందన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో 55 వేల మందికి సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. గతంలో సర్టిఫికెట్లు జారీ కావాలంటే నెల నుంచి రెండు నెలల సమయం పట్టేదన్నారు. కొందరు ఏ సర్టిఫికెట్ ఎలా తీసుకోవాలో కూడా తెలియదన్నారు. అలాంటి వారి కోసం 11 రకాల సర్టిఫికెట్లు ఒకే రోజులో వచ్చేలా సిఎం జగన్ మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నెల రోజుల పాటు నిర్వహించిన జగనన్న సురక్ష పథకంలో ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ పథకం విజయవంతంలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల పాత్ర కీలకంగా ఉందన్నారు. వారందరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలిబేగ్, జెసిఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, మొఘల్ సిరాజ్‌తుల్లా బేగ్, వైసిపి నాయకులు మయూర్ ఖాశిం, వేల్పుల వెంకటచెన్నారెడ్డి, షేక్ షెక్షావలి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విద్యుత్ ఎంప్లాయిస్ జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అంజయ్య

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అంజయ్య

విద్యుత్ శాఖలో దీర్ఘకాలంగా పనిచేస్తున కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఎపి స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అంజయ్య డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఎపి విద్యుత్ ఎంప్లాయిస్ జెఎసి ఒంగోలు సర్కిల్ ఆధ్వర్యంలో స్థానిక రాంనగర్‌లోని ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం వద్ద గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఒంగోలు సర్కిల్ జెఎసి ఛైర్మన్ ఎం.వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా అంజయ్య మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జెఎల్ఎం గ్రేడ్-2లను రెగ్యులర్ చేయాలన్నారు. పిఆర్‌సి 2022ను వెంటనే అమలు చేయాలన్నారు. విద్యుత్ శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని,శాఖలో 1999 నుంచి 2004 ఆగస్టు 31 వరకు నియమించబడిన వారికి జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దశల వారీ ఉద్యమంలో భాగంగా ఈనెల 4 నుంచి 7వ తేదీ వరకు విద్యుత్ కార్మికులు, ఉద్యోగులు వర్క్‌టు రూల్ ప్రకారం పనిచేస్తారని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సర్కిల్ సెక్రటరీ కెవిపి.రంగారావు, కో చైర్మన్ కెవి.రమేష్, వైస్ చైర్మన్ ఎస్. ఆనంద రావు, పి.చంద్ర శేఖర్, ఎస్‌కె.కాలేషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.లక్ష్మి నారాయణ, డిస్కామ్ ప్రెసిడెంట్ ఆర్.సంజీవ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం. దామోదరం, కె.వెంకట రవి, ఎన్.దయాకర్ రావు, కార్మికులు పాల్గొన్నారు.

పద్మావతికి డాక్టర్ మాదాసి నివాళి

ప్రజాశక్తి- శింగరాయకొండ

నివాళులర్పిస్తున్న డాక్టర్ వెంకయ్య

జరుగుమల్లి మండలం దావగుడూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కంచర్ల రామకష్ణ తల్లి కంచర్ల పద్మావతి గురువారం మతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న వైసిపి కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, పిడిసిపి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, ఎపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు అశోక్ కుమార్‌రెడ్డి, జరుగుమల్లి ఎంపిపి ప్రతినిధి బెల్లం సత్యనారాయణ, పైడిపాడు సర్పంచి భాస్కర్‌చౌదరి, కొండయ్య చౌదరి తదితరులు పద్మావతి మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సర్పంచి

శింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని బుంగబావి, బాలయోగి నగర్‌లో నిర్వహిస్తున్న అభివద్ధి పనులను సర్పంచి తాటిపర్తి వనజ గురువరం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. తొలుత బుంగబావి చెరువు అభివద్ధి పనులను పరిశీలించి పనులు పటిష్టంగా నిర్వహించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. చరిత్ర కలిగిన బుంగబావి చెరువు పూర్తి చేసి తర్వలో ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం బాలయోగి నగర్‌లో చేపట్టిన డ్రైనేజీ కాలువల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంజి సుబ్బారావు, వలేటి రవిశంకర్‌రెడ్డి, నాయకులు సవలం కోటేశ్వరరావు, జాన్‌కిషోర్, షేక్ మస్తాన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, బిల్‌కలెక్టర్ ముప్పవరపు రామయ్య, ప్రణయ్‌కుమార్, నక్కా శ్రీను, సతీష్, అశోక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 4 ఆగస్టు 2023

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ

పౌష్టికాహార కిట్లు అందిస్తున్న కృష్ణచైతన్య

ప్రజాశక్తి - సంతమాగులూరు

రాష్ట్రంలో మహిళా సంక్షేమమే లక్ష్యంగా సిఎం వైయస్ జగన్ పనిచేస్తున్నారని శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, అద్దంకి వైసిపి ఇంచార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ డి సుధ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. వైయస్సార్ సంపూర్ణ పోషక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టిక ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. అనంతరం పోషక ఆహార కిట్లను అందజేశారు. గర్భిణీలకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు ఇల్లూరి లక్ష్మీశేషు, వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, వెల్లలచెరువు సొసైటీ అధ్యక్షులు చింతా శ్రీధర్, డి గాలెయ్య, మోదేపల్లి శ్రీనివాసరావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, విప్పల మునసాల్ రెడ్డి, ఒరుగంటి కోటిరెడ్డి, నాగాబోతు రామాంజనేయులు, ఎంఈఒ వి కోటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్‌లు, సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

నగరం : గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నా రులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. రక్త హీనతతో పేదలు బాధపడకూడదనే ఉద్దేశంతో బలవర్ధకమైన పౌష్టికాహార కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల వద్దకు అంగన్వాడి సిబ్బంది వెళ్లి అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగమణి, తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, సూపర్వైజర్లు జ్యోతి, ప్రసున్న పాల్గొన్నారు.

చీరాల : పౌష్టికాహారంతో రక్తహీనత నియంత్రణతోపాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని పేరాల ఐదోవార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. వైయస్సార్ సంపూర్ణ పౌష్టికాహార కిట్లను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 5వ వార్డులో అంగనవాడి సెంటర్‌లో సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ చేశారు. ఇంటి వద్దకే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం ఆనందకరం అన్నారు. 18వ వార్డు గంజిపాలెంలో సంపూర్ణ పోషణ టేక్ హెూమ్ రేషన్, తల్లిపాల వారోత్సవాలలో కౌన్సిలర్లు దాసరి శారద, మామిడాల రాములు, సుబ్బారావు, తుమ్మ శ్రీను, చిలకోటి శ్రీను హాజరై పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌విఎం యశోద, ఏఎన్ఎం డి భాగ్యలక్ష్మి, ఎంఎస్‌కెబి ప్రవళిక, అంగనవాడి కార్యకర్త యు వరకామేశ్వరి, ఆర్ సురేఖ పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్లు అందిస్తున్న సూరగాని లక్ష్మి

ఫేస్ యాప్ స్కాన్ చేస్తున్న జెడ్పిటిసి భవనం శ్రీలక్ష్మి

తల్లి, బిడ్డ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హెూమ్ పథకం ద్వారా పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. జడ్పిటిసి భవనం శ్రీలక్ష్మి హాజరై గర్భవతులు, బాలింతలతో మాట్లాడారు. పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. ప్రభుత్వం ఇచ్చే ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడం బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాజ్యలక్ష్మి, ఏపిఎం టి మోహన్‌రావు, ఎంపిటిసి సభ్యులు షేక్ హయేషాబుడే, ఇంకొల్లు సెక్టార్ సూపర్‌వైజర్ వదనకుమారి పాల్గొన్నారు.

5న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడు ఆర్‌బికె వద్ద ఈనెల 5న శనివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య శిబిర సమన్వయకర్త తాళ్ళూరి రామాంజనేయులు, కిమ్స్ హాస్పిటల్స్ పిఆర్ఒ పి కాలేషావలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి లోపల శుక్లములు, పొరలు ఉన్నవారికి, సాధారణ వ్యాధులకు, గుండె సంబంధిత, ఎముకలు, కీళ్ల, నరముల వ్యాధులకు, గ్యాస్ ట్రబుల్ సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తారని తెలిపారు. కంటిలోపల శుక్లములు, పొరలు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ ద్వారా తమ హాస్పిటల్స్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9492120399 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

మాజీ ఎంపిటిసి జొన్నాదుల మృతి

జె వెంకట్రావు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, టిడిపి సీనియర్ నాయకులు జొన్నాదుల వెంకట్రావు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఎంపిటిసిగా గ్రామాభివృద్ధికి కృషి చేసిన ఆయన మృతి పార్టీకి తీరనిలోటని పలువురు టిడిపి నాయకులు అన్నారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. మంగళగిరిలోని తన పెద్ద కుమారుడు పాపారావు నివాసం వద్ద శుక్రవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

రైతులను శాస్త్రవేత్తలుగా మార్చడమే లక్ష్యం

మాట్లాడుతున్న ఎజ వెంకటకృష్ణ

ప్రజాశక్తి - అద్దంకి

రైతు సాగుచేసే పంటల్లో శాస్త్రవేత్తగా మార్చడమే పొలంబడి లక్ష్యమని ఎఓ కె వెంకటకృష్ణ అన్నారు. కలవకూరు ఆర్‌బికెలో వరి పంటపై పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. విత్తనశుద్ధి నుండి పంట కోత వరకు 14వారాలు పాటు వరి పంటపై శిక్షణ నిర్వహి స్తామని తెలిపారు. పొలంబడి లో రెండు ఎకరాలు ఎంచుకొని అర ఎకరం రైతు పద్ధతిలో, అర ఎకరంలో సమగ్ర యాజమాన్య పద్ధతి లో, ఒక ఏకరాలో ప్రయోగాల కొరకు సాగు చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి, ఆదాయం వచ్చే విధంగా శిక్షణ ఇస్తామని తెలిపారు. వివిధ పంటల సాగులో అవగాహన కొరకు బ్యాలెట్ బాక్స్ పరీక్ష నిర్వహించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువుల వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు జె మస్తాన్‌రావు, వివిధ గ్రామాల రైతులు, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చీరాల : ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా పంట తెగులు సోకకుండా అధిక దిగుబడిని పొందుతూ రైతులు అభివృద్ధి చెందవచ్చని ఆర్బికే చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. తోటవారిపాలెంలో ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్న రైతు రంగినేని ప్రవీణ్ కుమార్ వ్యవసాయ పొలాన్ని వ్యవసాయ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ సాగు రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రవీణ్ అనే రైతు కేవలం జీవా అమృతం ద్వారా కూరగాయలు పండిస్తున్నారని అన్నారు. ఆవు పేడ, ఆవు మూత్రం, శనగపిండి, బెల్లం నీటిలో పిచికారీ చేసి ఐదు రోజులు నానబెట్టి పొలంలో స్ప్రే చేస్తారని అన్నారు. ఎలాంటి రసాయన ఎరువులు, మందులు వాడకుండా తక్కువ ఖర్చుతో నాణ్యమైన కూరగాయలు పండిస్తున్నారని అన్నారు. ఈ పంటలకు ప్రజలు మంచి ధరలు చెల్లిస్తారని అన్నారు. కావున రైతులు ఈ విధంగా కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఎల్ఏ శ్రీనివాసరెడ్డి, తోటవారిపాలెం యూనిట్ ఎల్పిపిలర్‌లు స్వరూప, శిరీష, కవిత పాల్గొన్నారు.

పంటలు చూస్తున్న ఆర్‌బికె చైర్మన్ కావూరి

సిఐగా రమేష్

సిఐ రమేష్‌బాబు

ప్రజాశక్తి అద్దంకి

శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా విధులు నిర్వహిస్తానని నూతన సిఐ బి రమేష్‌బాబు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారిస్తామన్నారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది పూలమాల అందజేసి అభినందించారు.

ఫేస్ యాప్ స్కాన్ చేస్తున్న జెడ్పిటిసి భవనం శ్రీలక్ష్మి

తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆగస్టు 1 నుండి 7 వరకు జరిగే అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని, పోతపాలు అసలే వద్దని నినాదాలు చేశారు. తల్లి పాలు బిడ్డకు రోగనిరోధక శక్తి ఇస్తుందని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో సిడీపీఒ జి విజయలక్ష్మి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కర్, సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఏ సిడీపీఒ అరుణకుమారి, ప్రాజెక్టు సూపరవైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సూదివారిపాలెంలో నేత్రదానం

పులగం విమలమ్మ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో 516వ నేత్రదానం సూదివారి పాలెంలో జరిగినట్లు క్లబ్ ప్రతినిధి సోమేపల్లి రామమోహన్‌రావు తెలిపారు. గ్రామానికి చెందిన పులగం విమలమ్మ (80) మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. గుంటూరు శంకర్ నేత్రాలయం వైద్యులు గ్రామానికి వచ్చి విమలమ్మ కార్నియాలను సేకరించారు. కుటుంబ సభ్యులు బిక్షాలు, విజయ కుమారి, ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మిలను ఇంకొల్లు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కరి కమలేశ్వరరావు, జెట్టి వెంకటేశ్వర్లు అభినందించారు.

అంతరిక్ష పరిశోధనలో భారత్‌దే అగ్రస్థానం

ఇంజనీరింగ్ పట్టాలు ఇస్తున్న స్పేస్ డైరెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల

బిఇసి 10వ స్నాతకోత్సవ దినోత్సవం కళాశాల ప్రాంగణంలో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ ఏ రాజరాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్ష విజ్ఞాన పరిశోధన రంగంలో అభివృద్ధి చెందిన దేశాలతో భారతదేశం పోటీ పడుతుందన్నారు. భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధన రంగంలో భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఆ దిశగా పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్ప లనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి హరి పద్మ ప్రసాద్, ఉపాధ్యక్షులు డి రామ్మోహనరావు, గెల్లి దిలీప్, కళాశాల ప్రిన్సిపాల్ నజీర్, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోడీ మౌనం సిగ్గుచేటు

ప్రజాశక్తి - చీరాల

దేశంలో మతోన్మాద శక్తులను బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తుందని దళిత బహుజన పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మత ఘర్షణలు పెచ్చరిల్లుతున్నాయని అన్నారు. దేశంలో ముస్లిం, క్రైస్తవులు, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ పేరాల మసీదు సెంటర్లో గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ మణిపూర్ ఘటనలు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుంటే దేశ ప్రధాని మోడీ తనకు సంబంధం లేనట్లు మౌనంగా ఉండటం సిగ్గుచేటని అన్నారు. మణిపూర్, హర్యానా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఇలాంటి ఘటనలు దేశమంతటా విస్తరిస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బిజెపికి ప్రజలు వీడ్కోలు పలకాలని అన్నారు.

ఆందోళన చేస్తున్న దళిత బహుజన పార్టీ నాయకులు

వేతనాలు వెంటనే ఇవ్వాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

బదిలీలైన ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్ బాపయ్య డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందుంటుందని అన్నారు. యుటిఎఫ్ సభ్యత్వ నమోదును ఆయన గురువారం ప్రారంభించారు. సిపిఎస్, జీవో నెంబర్ 117రద్దు చేయాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెలవులు పెట్టినప్పుడు డిప్యూటేషన్లు స్టాండర్డ్ ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దబ్బకూటి హరిబాబు, సిహెచ్ గణేష్‌రావు, ఆర్థిక కార్యదర్శి కె రాజేష్, జిల్లా కౌన్సిలర్ హుస్సేన్ పాల్గొన్నారు.

21 నాటికి

స్పందన అర్జీలన్నీ పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

ఆగస్టు 21 నాటికి గిద్దలూరు నియోజకవర్గంలో స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలన్నింటినీ పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల రెవెన్యూ సిబ్బందితో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ సేతు మాధవన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత మే 25 తేదీన గిద్దలూరులో జరిగిన స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో దాదాపు 225 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అందులో దాదాపు 75 శాతం అర్జీదారులకు ఎండార్స్మెంట్ చేసి పరిష్కార దిశగా పనిచేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. వచ్చిన అర్జీల్లో 99 శాతం భూ సమస్యలని తెలిపారు. మిగతా 25 శాతం ఆగస్టు 21వ తేదీ లోపు పరిష్కారం చేయాలని, అర్జీదారులకు సరైన సమాధానం ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆరు మండలాల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, విఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజమే ప్రభుత్వ ధ్యేయం

- నేరుగా లబ్ధిదారుల చెంతకే పౌష్టికాహారం - మంత్రి ఆదిమూలపు సురేష్

మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం చేయాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. గురువారం యర్ర గొండపాలెం పట్టణంలోని ప్రసన్నాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో ఈ పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ఐసీడీఎస్ పీడీ మాధురి అధ్యక్షత వహించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో కిటుకు నెలకు ఒక్కొక్కరిపై రూ.850 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. అనంతరం మంత్రి సురేష్ ఆధ్వ ర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, త్రిపురాంతకం జడ్పిటిసి మాకం జాన్ పాల్, యర్రగొండపాలెం సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, బివి సుబ్బారెడ్డి, నామకులు ఐవి సుబ్బారావు, షేక్ వలి, రాములు నాయక్, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, తహశీల్దార్ కె రవీంద్రారెడ్డి, సీడీపీవో ఎం పద్మావతి, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు కెవి సుబ్బమ్మ, ఏ పద్మజ, హేమలత, హైమావతి, శివలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'సురక్ష' పథకం సంజీవని లాంటిది

జగనన్న సురక్ష పథకం సంజీవని లాంటిదని రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం యర్రగొండపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి సురేష్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇలాంటి పథకాన్ని అమలు చేయలేదని తెలిపారు.

ఎమ్మెల్యేను అడ్డుకోవడం సబబు కాదు..

గడపగడపకూ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజేఆర్ సుధాకర్‌బాబు పేర్నమిట్టలోని 41వ డివిజన్‌కు వెళ్తే టిడిపి నాయకులు అడ్డుకోవడం సబబు కాదన్నారు. ఎమ్మెల్యేను అడ్డుకునే హక్కు మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. అడ్డుకున్న వారి వెనుక ఎవరెవరి పాత్రలు ఉన్నాయో పరిశీలించి జిల్లా కలెక్టర్, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, త్రిపురాంతకం జడ్పిటిసి మాకం జాన్‌పాల్, యర్రగొండపాలెం సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, బివి సుబ్బారెడ్డి, నామకులు ఐవి సుబ్బారావు, షేక్ వలి, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో హింసను ఆపాలి

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

కొవ్వొత్తుల ప్రదర్శనలో నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసను ఆపాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండను ఆపాలని కోరుతూ డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్‌లో గురువారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, ఒంగోలు నగర అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ డానియల్, కె.బాలచంద్రం, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షమ్మి, కె రమాదేవి, ఆవాజ్ జిల్లా నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు.

శాంతి ర్యాలీలో పాస్టర్లు

పాస్టర్ల శాంతి ర్యాలీ

మణిపూర్‌లో హింసా కాండను అపాలని ఒంగోలు టౌన్ డినామినేషన్ చర్చెస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో పాస్టర్లు గురువారం శాంతి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఐజాక్‌బాబు, కార్యదర్శి జి.భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సర్టిఫికెట్లు

మంత్రి నాగార్జున

మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-కొల్లూరు

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికీ సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. కొల్లూరులోని వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా జులై 1 నుండి నెల రోజులు పాటు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. 15 వేల క్యాంపుల ద్వారా ఒక కోటీ 29 లక్షలా 24 వేలా 42 కుటుంబాలకు 84 లక్షలా 13 వేలా 697 సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. వేమూరు నియోజకవర్గంలో 75,497 కుటుంబాలకు 94,056 సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కొంతమంది పాదయాత్రలు చేస్తున్నారని, ఎక్కడ బస్సులు ఎక్కుతున్నారో.. ఎక్కడ దిగుతున్నారో అర్థంకావటం లేదన్నారు. పాదయాత్రకి విలువ లేకుండా చేస్తున్నారని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధిపై చర్చకు సిద్ధమని.. మీరు సిద్ధమేనా అని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.

అవినీతి ఆరోపణలు వస్తే చర్యలు

జిజిహెచ్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్

మాట్లాడుతున్న భగవాన్‌నాయక్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పేషెంట్లకు సౌకర్యాల విషయంలో రాజీపడేది లేదని, సిబ్బందిపై అవినీతి ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తామని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్ తెలిపారు. జిజిహెచ్‌లో పేషెంట్లు, లేదా వారి సహాయకుల నుంచి డబ్బులు డిమాండ్ చెయ్యడం లేదా వారిని ఇబ్బందులను గురిచేసినట్లు ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలోని గైనకాలజీ, ఆపరేషన్ విభాగం, ఒపి విభాగాల సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు అంకితభావం కలిగిన సిబ్బంది వున్నారని, ఒకరిద్దరు తప్పు చెయ్యడం వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని చెప్పారు. సిబ్బందిపై శాఖాధిపతుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు. సమావేశంలో సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ చైతన్యవర్మ, డిప్యూటీ ఆర్ఎం డాక్టర్ మాధురి, డాక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.